## నేడు విత్తన మేళా

జగిత్యాల టౌన్, మే 23: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఈనెల 24న విత్తన మేళా నిర్వహించనున్నట్లు సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల రైస్-1 (జేజీఎల్ 24423) దొడ్డు రకం ఫౌండేషన్ విత్తనం 25 కిలోలకు రూ. 1100, జగిత్యాల రైస్-2 (జేజీఎల్ 28545) సన్న రకం ఫౌండేషన్ విత్తనం 20 కిలోలు రూ. 960, జగిత్యాల రైస్-3 (జేజీఎల్ 27356) మిక్కిలి సన్నరకం ఫౌండేషన్ విత్తనం 15 కిలోలు రూ. 750, జేజీఎల్ 33124 సన్న రకం పీఆర్సీ 20 కిలోలు రూ. 960, జేజీఎల్ 28639 దొడ్డు రకం పీఆర్సీ 25 కిలోలు రూ. 1100 చొప్పున విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులు 97015 92326, 96183 91562, 99088 50198 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## పరామర్శ

సారంగాపూర్, మే 23: బీర్‌పూర్ మండలం చిత్రవేణి గూడెంకు చెందిన మెస్రం సురేందర్ వడదెబ్బతో గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, నాయకుడు జితేందర్ యాదవ్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

సాయిఅక్షయ్ (ఫైల్)

ఇబ్రహీంపట్నం, మే 23: మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహాజన శివరామకృష్ణ తన కొడుకు సాయిఅక్షయ్‌తో కలిసి కారులో ఎంసెట్ కౌన్సెలింగ్ కోసం బుధవారం హైదరాబాద్‌కు వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా ఇబ్రహీంపట్నం మండలంలోని గండి హనుమాన్ ఆలయం వద్ద సిమెంట్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. శివరామకృష్ణకు తీవ్ర గాయాలు కాగా, సాయి అక్షయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. శివరామకృష్ణ భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నవీన్‌కుమార్ పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కోరుట్ల, మే 23: పట్టణంలోని ఎస్కోని గుట్ట కాలనీకి చెందిన సయ్యద్ అజ్మత్ (30) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్కోనిగుట్ట కాలనీకి చెందిన సయ్యద్ అజ్మత్ తన భార్య రుహీనా బేగంతో కలిసి హాజీపురాలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి ఒంటరిగా తన ఇంటికి వచ్చిన ఆయన ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రుహీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అంజన్న ఆలయ ప్రాకార మండపంలో పూజలు చేస్తున్న సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, పక్కన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, తదితరులు

# కొండగట్టులో హరీశ్‌రావు పూజలు

- అంజన్న సన్నిధిలో ముడుపు చెల్లించిన మాజీ మంత్రి

మల్యాల, మే 23: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక ముడుపు కట్టగా, ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆలయ ప్రాకార మండపంలో ప్రత్యేక పూజలు చేసి, ముడుపు విప్పారు. అనంతరం ప్రధాన ఆలయంలో వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రధాన ఆలయంలోని వేంకటేశ్వరస్వామి, లక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు జితేంద్రప్రసాద్, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామిలు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, సహకార సంఘం అధ్యక్షుడు సాగర్‌రావు, నాయకులు తిరుపతిరెడ్డి, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

## పట్టు పురుగుల పెంపకంతో అదనపు ఆదాయం

శిక్షణకు హాజరైన యువ రైతులు

జగిత్యాల టౌన్, మే 23: పట్టు పురుగుల పెంపకంతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పొలాస వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ సైదా నాయక్ సూచించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస వ్యవసాయ కళాశాలలో షెడ్యూల్డ్ కులాల రైతులకు మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటల ద్వారా ఆదాయం అంతంత మాత్రమే వస్తోందన్నారు. పట్టు పురుగులను పెంచడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఆసక్తి ఉన్న రైతులు బృందాలుగా వస్తే శిక్షణ ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ రత్నాకర్, శ్రీనివాస్ నాయక్, సాయికుమార్, ఎల్లాగౌడ్, సుష్మా దేవి, రైతులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు, కొనుగోలు కేంద్రం సందర్శన

రైస్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొడిమ్యాల, మే 23: మండలంలోని శ్రీరాములపల్లిలో రైస్ మిల్లు, పూడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. ధాన్యం బస్తాలను త్వరగా అన్‌లోడ్ చేయించాలని మిల్లు యజమానికి సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని త్వరగా తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. డీఎం హతిరామ్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహస్వామి, ఆర్ఐ కరుణాకర్, సీఈవో అనుమండ్ల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్యపడొద్దు

- ప్రతి గింజా కొనుగోలు చేస్తాం
- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 23: అన్నదాతలు అధైర్యపడొద్దని, ప్రతి గింజా కొనుగోలు చేస్తామని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా భరోసా ఇచ్చారు. జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షానికి తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. 427 కొనుగోలు కేంద్రాల ద్వారా 3,60,547 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 48,529 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 598 కోట్లు ఇప్పటికే జమ చేసినట్లు స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 90 శాతం కొనుగోళ్లు పూర్తయినట్లు చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాల్లో జగిత్యాల రెండో స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. 156 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయినట్లు తెలిపారు. మిగితా కేంద్రాల్లో ఈనెల చివరి వరకు కొనుగోళ్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పలు కేంద్రాల్లో సుమారు 15799 క్వింటాళ్ల ధాన్యం తడవగా, రైస్‌మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ధాన్యం మిల్లుల్లో త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కేంద్రాల్లో ఉన్న ధాన్యం త్వరగా తూకం వేసి, బస్తాలపై టార్పాలిన్లు కప్పాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## నేడు పాలిసెట్

జగిత్యాల, మే 23: జిల్లాలో శుక్రవారం పాలిసెట్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్‌కేఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆరు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2190 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష సమయాని కంటే గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించమని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పడాల తిరుపతి, చీఫ్ సూపరింటెండెంట్లు కరుణాకర్, ఎన్ సందీప్, తదిరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన

జగిత్యాల రూరల్, మే 23: మండలంలోని తాటిపల్లి గ్రామంలో జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో గురువారం మహిళలకు భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధికారత బృందం సభ్యులు మాట్లాడుతూ, భేటీ బచావో-భేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, బాల్యవివాహం చేయడం ద్వారా అనర్థాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, మహిళా సాధికారత బృందం సభ్యులు గౌతమి, హిమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

కథలాపూర్, మే 23: కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. మండలంలో ఏడాదిగా చేపట్టిన ఉపాధిహామీ పనులపై ప్రజావేదికలో చర్చిస్తారని పేర్కొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

మెట్‌పల్లి, మే 23: మెట్‌పల్లి పట్టణంలో ఇటీవల జరిగిన మహిళా హత్య కేసులో నిందితుడు షేక్ అప్సర్‌ను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్‌కు చెందిన సింగం మమత (38)కు మెట్‌పల్లి పట్టణంలోని రాంనగర్‌కు చెందిన గంగాధర్‌తో వివాహమైంది. వీరికి కొడుకు, కూతురు ఉన్నారు. జీవనోపాధి కోసం భర్త గల్ఫ్ వెళ్తుండేవాడు. ఈ క్రమంలో మమతకు సాయిరాంనగర్ కాలనీకి చెందిన షేక్ అప్సర్‌తో పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారి తీసింది. గల్ఫ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత గంగాధర్ తన భార్యను మందలించినా మార్పు రాలేదు. గొడవల కారణంగా భార్యకు నాలుగేళ్ల క్రితం విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి స్థానిక ప్రభుత్వ దవాఖాన సమీపంలోని ఓ అద్దె ఇంట్లో మమత పిల్లలతో కలిసి ఉంటూ ప్రియుడితో సహజీవనం సాగిస్తున్నది. కొంత కాలంగా అప్సర్‌కు తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 20న అర్ధరాత్రి కోపంతో మమతను చున్నీ, కేబుల్ వైర్‌తో గొంతు నులిమి కత్తితో కడుపులో పొడవగా తీవ్ర రక్త స్రావమై అక్కడికక్కడే మృతి చెందింది. మమత కొడుకు సింగం గ్రహీత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో సీఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలి

పెంబట్లలో విద్యార్థినికి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

సారంగాపూర్, మే 23: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి నారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి నారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో పూర్తి స్థాయిలో వసతులతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, రాజు, రాజేంధర్, వెంకటేశ్వర్లు, సుజాత, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

కొడిమ్యాల, మే 23: గంగారాంతాండా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ రాజమణి సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ రాజమణి

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## ప్రభుత్వ దవాఖానలను సందర్శించిన విద్యుత్ అధికారి


ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

జగిత్యాల, మే 23: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలను జిల్లా విద్యుత్ అధికారి సత్యనారాయణ సందర్శించారు. ప్రభుత్వ ప్రధాన దవాఖానలో విద్యుత్ సరఫరా చేస్తున్న 2 సర్వీస్‌లను, అత్యవసర సమయంలో విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 3 జనరేటర్లను పరిశీలించారు. వాటిని ఆన్ చేయించి అన్ని సక్రమంగా పని చేస్తున్నాయని నిర్ధారణ చేశారు. అలాగే, మాత శిశు ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ సరఫరా చేస్తున్న సర్వీస్‌లు, 125 కేవీఏ సామర్థ్యం గల జనరేటర్ పని తీరును పరిశీలించారు. విద్యుత్ ఉద్యోగులు రాజిరెడ్డి, నగేశ్‌కుమార్, రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టులో గిరి ప్రదక్షిణ

ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

మల్యాల, మే 23: కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాల చుట్టూ గల కొండ చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో గురువారం 14వ సారి చేపట్టారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఘాట్‌రోడ్ మార్గం ద్వారా ఆలయానికి అక్కడి నుంచి డబ్బుతిమ్మయ్యపల్లి, రాంసాగర్, మద్దుట్ల, రామన్నపేట, నూకపల్లి, మల్యాల ఎక్స్‌రోడ్ మీదుగా సుమారు 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, దీక్షాపరులు తదిరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, మే 23: భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు గోపు పెద్ద సాయిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులను గురువారం జగిత్యాల జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోక జలపతిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, నాయకులు నాంచారి రాజేందర్, రవీందర్‌రెడ్డి, శేఖర్, ఆనందరెడ్డి, శంకర్, లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, బుచ్చయ్య, రాజు తదితరులున్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

మేడిపల్లి, మే 23: ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో త్రివేదిక కోరారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులతో వెళ్లి తీసుకోవాలని కోరారు.

## నేడు ఎంపీపీ ఎన్నికకు ప్రత్యేక సమావేశం

మల్యాల, మే 23: మల్యాల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవో పులి మధుసూదన్ సమక్షంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎన్నికపై మండల పరిషత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు. మండల పరిషత్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## వరి కొయ్యలను కలియ దున్నాలి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వాణి

కొడిమ్యాల, మే 23: రైతులు వరి కొయ్యలను భూమిలోనే కలియ దున్నాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి సూచించారు. రామకిష్టాపూర్ గ్రామంలో రైతులకు వానకాలం పంటల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, ఏఈవోలు మంజుల, శ్రీనివాస్, గ్రిష్మ తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనుల పరిశీలన

పెగడపల్లి, మే 23: బతికపల్లి కొచ్చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పూడికతీత పనులను గురువారం డీఆర్డీవో అడిషనల్ పీడీ మదన్‌మోహన్ పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డు ఉన్న కూలీలందరికీ పని కల్పించడంతో పాటు గ్రామాల్లో కొత్త పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి నిఖిల్‌రెడ్డి, టీఏ రాజేశం, ఎఫ్ఏ మంజుల పాల్గొన్నారు.

చెరువులో పూడికతీత పనులను పరిశీలిస్తున్న అడిషనల్ పీడీ మదన్‌మోహన్

## విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు జిల్లావాసి ఎంపిక

జగిత్యాల, మే 23: హైదరాబాద్‌లోని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాలకు చెందిన సంకోజి వెంకటరమణను విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేశారు. వెంకటరమణకు అవార్డు రావడంపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టీవీ సత్యం, టీవీ సూర్యం, గుండేటి రాజు, అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, పడాల సత్యం, దండె గోవర్ధన్, రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుదాఘాతంతో బర్రె మృతి

జగిత్యాల రూరల్, మే 23: మండలంలోని అంతర్గాం గ్రామంలో బొందుగుల స్వామిరెడ్డికి చెందిన బర్రె విద్యుదాఘాతంతో మృతి చెందింది. బర్రె విలువ సుమారు రూ. లక్ష ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## బుద్ధ పౌర్ణమి వేడుకలు

కోరుట్ల, మే 23: పట్టణంలోని సాయి రామ ఆలయంలో గురువారం బుద్ధ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్

రాజన్న సిరిసిల్ల, మే 23 (నమస్తే తెలంగాణ)/తెలంగాణచౌక్/ ఎల్లారెడ్డిపేట: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. యువత క్రీడ ల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి, స్వీ య క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చా రు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్-20 24 కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. జిల్లా కేంద్రంతోపాటు ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి మండలాల్లో క్రీడా పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. యువత వ్యసనాలకు బానిసై, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు, మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్తీమీట్-2024లో క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

పట్టణంలో నిరసన తెలుపుతున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు

జగిత్యాల, మే 23: నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 3 నెలల వేతనాలతో పాటు 7 నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా విభాగాల ఉద్యోగుల అసోసియేషన్ల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్‌ను గురువారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే, జగిత్యాల కలెక్టరేట్‌లో ఏఐటీయూసీ నాయకుడు వెన్న మహేశ్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా విభాగాల ఉద్యోగుల సంఘం సభ్యులు శంకర్, రాంరెడ్డి, తిరుమలరెడ్డి, సమీ, ఆనంద్, పండరి, రాజశేఖర్, రాణి, నరసింహ, ఏఎన్ఎంలు అనురాధ, ధనలక్ష్మి, మాదేశి శిరీష, మేరీ, మరియా, శైలజ, పద్మ, శృతి, చందు, సత్యనారాయణ, సంతోష్, సురేశ్, గంగాధర్, తిరుమలేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ధర్మపురి, మే 23: ధర్మపురి గోదావరి ఒడ్డున గల సంతోషిమాత ఆలయంలో గురువారం వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి మాద్వాచారి రాంకిషన్ మంత్రోచ్చరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో అర్చకులు రాంకిషన్, పవన్‌కుమార్, చిరంజీవి, కపిల్, నిఖిల్ పాల్గొన్నారు.

పెగడపల్లి, మే 23: మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి వేద పండితుడు గుండి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. గంగుల లక్ష్మి-కొమురెల్లి, దాసరి సుమిత్ర-గోపీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కథలాపూర్, మే 23: దుంపేటలో లక్ష్మీనృసింహస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీ మల్యాల రమేశ్, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

మెట్‌పల్లి రూరల్/రాయికల్, మే 23: మెట్‌పల్లి మండలం మేడిపల్లిలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి, రాయికల్ మండలం భూపతిపూర్‌లోని వేంకటేశ్వరస్